



నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**కర్నూలు నంద్యాల**

గురువారం | 01 మే 2025 — పేజీలు 8


## ఆస్తిపన్నుల వసూళ్లలో

# అక్రమ దందా..!!



- 50 శాతం రాయితీ దేవుడెరుగు..
- సచివాలయ ఉద్యోగుల చేతివాటం
- మున్సిపల్ రెవెన్యూ సెక్షన్‌లో చక్రం తిప్పుతున్న ఉద్యోగి




ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మున్నిపల్ కార్యాలయానికి ప్రజలు చెల్లించాల్సిన పన్నుల్లో ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఆస్తులను బట్టి పన్నులు వేల రూపాలకు చేరుకుంది.. అయితే ఇందులో సచివాలయ ఉద్యోగులు చేతివాటం ప్రదర్శింస్తున్నారు.. ఆస్తి పనుల వసూళ్లలో అక్రమ దందాకు తెరలేపుకున్నారు.. అసలే వేలకు వేల రుపాయలు పన్నుల రూపేన చిల్లిస్తున్న పట్టణ ప్రజలకు కింది స్థాయి ఉద్యోగుల బెదిరింపులను తట్టుకోలేక సతమతం అవుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో 23, 24, వార్డు సచివాలయాల్లో రెవిన్యూ సెక్షన్‌లో విధులు చేపడుతున్న ఉద్యోగి ఆక్రమంగా అధిక పన్ను చెలించాలని హుకూం జారీ చేసి సచివాలయాల్లో చక్రం తిప్పుతున్నారు. దీంతో నివాస స్థలాలు, గృహ యజమానులను పీల్చి పిప్పి చేస్తున్నారు.ఒక్కో యాజమానికి ఎటువంటి పన్ను అయిన రూ. 5 వేల మిగతా 2లో

**బనగానపల్లె రూరల్,అవుకు మేజర్ న్యూస్ః** బుధవారం సాయంత్రం బనగాన పల్లె మండల పరిధిలో గాలివాన భీభత్సం సృష్టించింది. ఉరుములతో గాలి వానతో వంద ఏళ్లనాటి వృక్షాలు నేలకొరగగా విద్యుత్ స్థంబాలు విరిగిపడ్డాయి. సాధు కొట్టం సమీపంలో భారీ వేప వృక్షం రహదారికి అడ్డంగా పడిపోవడంతో దాదాపుగా రెండు గంటలపాటు ఆ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి కిలో మీటరు మేర వాహనాలు ఇరువైపుల నిలిచిపోయాయి.అలాగే మీరాపురం సమీపంలో విద్యుత్ స్థంబాలు నేలకొరగగా ఆయా గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎస్.ఐ దుగ్గిరెడ్డి సాధుకొట్టం గ్రామాన్ని చేరుకొని దారిలో మిగతా 2లో




- సాధుకొట్టం,అవుకు గ్రామాల్లో నెలకొరిగిన ఏళ్ళ నాటి చెట్లు
- విరిగిపడిన విద్యుత్ స్తంభాలు, రోడ్లపై పడిన విద్యుత్ తీగలు
- జలమయమైన రోడ్లు..విద్యుత్‌కు అంతరాయం
- భారీ వర్షం, చెట్లు నెలకొరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం




## బనగానపల్లె నియోజకవర్గంలో

# గాలి వాన భీభత్సం



దుగ్గిరెడ్డి సాధుకొట్టం వద్ద రోడ్డుకు చెట్టు అడ్డంగా పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన దృశ్యం

## లింగవివక్షతను వ్యతిరేకించిన అభ్యదయవాది

# బసవేశ్వరుడు

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- ఘనంగా శ్రీ బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు



శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి ః** సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించి సమసమాజం కోసం పోరాడిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం మహాత్మ శ్రీ బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా యువజన సంక్షేమ శాఖ-సెట్కూర్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో

## పిఎం సూర్యఘర్ పథకం అమలులో

# పురోగతి సాధించాలి

- ఏడు గ్రామాలు మోడల్ సోలార్ విలేజ్‌లుగా గుర్తింపు
- స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి ః** జిల్లాలో పిఎం సూర్య ఘర్ పథకంలో అమలులో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఏపి ఎస్పీడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పిఎం సూర్య ఘర్, పిఎం కుసుమ్ పథకం అమలు పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2లో

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా



పాల్గొన్న అధికారులు

## హైందవ మతాన్ని సంస్కరించిన మహాత్ముడు విశ్వగురువు

# శ్రీ బసవేశ్వరుడు

- శివతత్వ ప్రచారకుడు..వీరశైవుల ఆరాధ్యుడు బసవేశ్వరస్వామి
- వీరశైవ లింగాయత్ మతానికి బీజం
- అధికారికంగా శ్రీ బసవేశ్వరస్వామి జయంతి వేడుకలు
- శ్రీ బసవేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శివుడు మించిన వాడులేడన విశ్వాసంతోశివతత్వ ప్రచారానికి.. వీరశైవ లింగాయత్‌ల మతానికి బీజాలు వేసి శివుడంటే ఒక కనిపించని శక్తి అని విగ్రహారాధనను వ్యతిరేకించిన విశ్వగురువు మహాత్ముడు మిగతా 2లో




విశ్వగురు శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

సూర్య



# బనగానపల్లె నియోజకవర్గంలో గాలి వాన భీభత్సం

(మొదటి పేజి తరువాయి)

ఉన్న చెట్లను తాత్కాలికంగా తొలగించి రాకపోకలకు మార్గం కల్పించారు.

**అవుకులో గాలివాన భీభత్సం :**

బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకులో బుధవారం గాలి వాన భీభత్సం సృష్టించింది ఎండ వేడితో అలమటిస్తున్న ప్రజలకు ఒక్కసారిగా ఎండ వీడింది ఉపశమనం లభిం చింది వానతోపాటు గాలి అధికంగా వీయడంతో పట్టణంలో దాదాపుగా 10 నుండి 15 వృక్షాలు నేలకొరిగాయి. పలుచోట్ల విద్యు త్ స్థంభాలు విరిగి కరెంటు తీగలు రోడ్లమీద పడటం జరిగింది. వృక్షాలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షం తగ్గిన తరువాత వాటిని అధికారులు తొలగించే ప్రయత్నం చేయడంతో రాకపోకలు సజావుగా సాగా యి. దాదాపుగా 100 నుండి 150 సంవత్సరాల చరిత్ర కలిగిన వృక్షాలు బుధవారం కూలిపోవ డంతో పట్టణ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోన య్యారు. సబ్ రిజిష్టర్ కార్యాలయం నందు మండపం వీధి, తేరు వీధి, జమ్ములమ్మ గుడి, తదితర స్థలాలలో వృక్షాలు నేలకొరిగాయి. తేరు దగ్గర వృక్షం నేలకొరిగి ప్రక్కనున్న ఇంటిపై పడటంతో ఇంటి ప్రహరీ గోడ పాక్షికంగా దెబ్బతినింది. వర్షం వలన రహదారులన్నీ జలమయం అయ్యాయి.

# పిఎం సూర్యఘర్ పథకం అమలులో పురోగతి సాధించాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లాలో పిఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 87,477మంది రిజిస్టర్ అయ్యారని, ఎస్సి,ఎస్టి కింద 81,390మంది ఇతరులు 6,087మంది రిజిస్టర్ అయ్యారన్నారు. ఏపిఈఆర్సి నుండి ఎస్సి,ఎస్టిలకు సంబంధించిన అప్రూవల్ వచ్చిన వెంటనే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ఈని ఆదేశించారు. మోడల్ సోలార్ గ్రామాల కింద నియోజకవర్గానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారన్నారు. అందులో భాగంగా 6 గ్రామ పంచాయతీలను, సిఎం హామీ కింద పుచ్చకాయల మాడ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మోడల్ సోలార్ గ్రామాల్లో 100ఇళ్లకైనా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి ఈ అంశంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. వారికి రుణాలు ఇప్పించి ఇన్స్టాల్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రూ.1లక్ష40వేలు విలువ చేసే 2కిలో వాట్స్ సోలార్ ప్యానెల్ కొని ఇన్స్టాల్ చేసుకుంటే రూ.60వేలు సబ్సీడీ వస్తుందని, 20ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకోవచ్చనే వివరాలను వారికి తెలియాలని కలెక్టరేట్ డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. పిఎం కుసుమ్కి సంబంధించి ఈ నెల 8న టెండర్ పనులు పూర్తవ్వగానే వాటిని ఏ విధంగా ఇనస్టాల్ చేయాలనే యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ ఉమాపతి, ఈఈ ఓబులేసు, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, మెప్మా పిడి నాగశివలీల తదితరులున్నారు.

# హైందవ మతాన్ని సంస్కరించిన మహాత్ముడు విశ్వగురువు శ్రీబసవేశ్వరుడు

(మొదటి పేజి తరువాయి)


కలెక్టర్ రాజకుమారిని సన్మానిస్తున్న వీరశైవ సంక్షేమ సమాజం సభ్యులు

శ్రీబసవేశ్వరస్వామి అని...వీరశైవుల ఆరాధ్యుడుగా ఇంటి ఇలవేల్పుగా పూజలందుకుంటున్న శ్రీబసవేశ్వరస్వామి 892వ జయంతి వేడుకలు అధికారికంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ రాజకుమారి నిర్వహించారు. శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటానికి కలెక్టర్తో పాటు డీఆర్వో రామునాయక్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, వీరశైవ సంక్షేమ సమాజ సభ్యులు పాల్గొని పూలమాలలు వేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ శ్రీబసవేశ్వరస్వామి బోధనల ద్వారా స్ఫూర్తి పొంది సమాజ శ్రే యస్సుకు పాటుపడాలన్నారు. మహాత్మ శ్రీబసవేశ్వరస్వామి 12వ శతాబ్దానికి చెందిన వారని ప్రపంచం దేశమంతా వారి భావనలు, ఆలోచనలు గురించి తెలియజేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతోత్సవాలు నిర్వహించండం సంతోషించదగ్గ విషయమన్నారు. జిల్లా విభజన తరువాత మొట్టమొదటి సారిగా బసవేశ్వరస్వామి జయంతి



హాజరైన వీరశైవులు

వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివతత్వాన్ని బోధించడంతో పాటు శివునికి రూపం లేదు దేవుడు మనలోనే ఉన్నాడన్న సత్యాన్ని బోధిస్తూ కుల, మత వివక్షత కోసం పాటుపడ్డారన్నారు. 12వ శతాబ్దంలో వర్ణాంతర వివాహాలు కూడా చేయడంతో పాటు స్త్రీ, పురుష బేధ నిర్మూలన కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అన్ని కులాల వారు ఒకేచోట కూర్చుని భోజనం చేసే సంప్రదాయాన్ని వీరి సమయంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అప్పటి నుంచే కులవివక్షతను కూకటివేళ్లతో తొలగించడానికి కృషి చేసినట్లు తెలిపారు. దేశమంతా లింగాయత్ ధర్మవ్యాప్తి కోసం కృషి చేశారన్నారు. వీరు సుమారుగా 64లక్షలకు పైగా ప్రవచనాలు రాయడం ద్వారా విశ్వగురువుగా ఖ్యాతి పొందడం జరిగిందన్నారు. ఆయన ప్రవచనాల ద్వారా ఉన్నతమైన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. అనంతరం కలెక్టర్ రాజకుమారిని వీరశైవులు శాలువా, మెమోంటోతో సన్మానించారు. ఈకార్యక్రమంలో శ్రీవీరభద్రస్వామి ఆలయ అర్చకులు సాంబయ్య, నేషనల్ కళాశాల అధ్యాపకులు మల్లికార్జునలు పాల్గొని బసవేశ్వరస్వామి ప్రాముఖ్యత గురించి వివరించారు.

# 3న కాశిరెడ్డి నాయన ఆరాధన

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తువ్వదొడ్డి గ్రామంలో మే 3వ తేదీన కాశిరెడ్డి నాయన 19వ వార్శికోత్సవ ఆరాధన కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధర్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. బుదవారం వారు మాట్లాడుతూ కాశిరెడ్డి నాయన ఆరాధన కార్యక్రమం సందర్భంగా 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో బాగంగానే 3వ తేదీన సాయం కాలం 4గంటలకు స్వామి వారి ప్రభ రథోత్సవం నిర్వహిస్తామన్నారు.ఆరాధన సందర్భంగా దాతల సహకారంతో 2వ తేదీన ముగ్గుల పోటీలు,ట్రాక్టర్తో రివర్స్ గేర్తో తోలడం, మరియు 3వ తేదీన గిరక బండి పోటీలు4వ తేదీన రాతి దూలం (బండ లాగుడు) పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఆయా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఆసక్తిగల వారు గిరక బండి పోటీలకు 400రూ బండలాగుడు పోటీలకు 600రూ ఆయా తేదీలలో ఉదయం 8గంటల లోగా నమోదు రుసుము చెల్లించాలన్నారు. అంతే కాకుండా 3వ తేదీ రాత్రి 9గంటలకు కీ.శే.లక్కీరెడ్డి సంజీవ రెడ్డి అండ్ బ్రదర్స్, కీ.శే.తలకంటి శ్యామ్ సుందర్ రెడ్డి మరియు రేమట చిన్న తిమ్మారెడ్డి జ్ఞాపకార్థంగా హైదారాబాద్ వారిచే సినీ ఆర్కెస్ట్రా,మిమిక్రీ మరియు రేలారేరేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున మండల ప్రజలు స్వచ్ఛంగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు తీసుకుని స్వామి వారి ఆశిస్సులు పొందాలని కోరారు.



## లింగవివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయవాది బసవేశ్వరుడు

(మొదటి పేజి తరువాయి)

బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్, వీరశైవ, జంగమ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వరుడు తన వచన సాహిత్యంతో, అభ్యుదయ భావాలతో, ప్రజలందరిని కుల,మతాలకు అతీతంగా ఏకం చేసిన మహనీయుడన్నారు. 12వ శతాబ్ధంలో కర్ణాటకలో జన్మించిన బసవేశ్వరునికి ఆ రోజుల్లోనే మనుషులంతా ఒక్కటే, అందరు సమానం అనే ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రతిరోజు దాదాపు 2లక్షల మందికి భోజనం పెట్టి తర్వాత భోజనం చేసేవారని, తన ఉపదేశాలతో కర్ణాటక, ఏపి, సౌత్ ఇండియాలోనే ఒక దేవునిగా పూజించబడుతున్నారన్నారు. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఈఓ డా వేణుగోపాల్, వీరశైవ ఐక్య సంఘం అధ్యక్షులు ఏజి మల్లికార్జునప్ప, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, సంఘ సభ్యులు విశ్వేశ్వరయ్య, శివరాజ్, యాగంటయ్య, శెట్టి వీర శేఖరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు ఎంపిడిఓగా జి. ప్రభావతిదేవి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు డిప్యూటీ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న జి. ప్రభావతిదేవి ప్రమోషన్ పై పెద్దకడుబూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ ఎంపిడిఓ గా నియమిత లైయ్యారని ఇంచార్జ్ ఎంపిడిఓ జయరాముడు బుధవారం విలేకరులకు తెలిపారు. అలాగే ఇన్చార్జ్ ఎంపిడిఓగా ఉన్న జయరాముడును యధావిధిగా పెద్దకడుబూరు మండల ఇవోఆర్డీగా భాద్యతలు స్వీకరించారు.

## పెద్దకడుబూరులో ఘనంగా బసవ జయంతి వేడుకలు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో బుధవారం బసవ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బసవణ్ణకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం 6గంటల ప్రాంతంలో కొందరు వ్యక్తులు తమతమ ఎద్దులను ప్రత్యేకంగా రంగు రంగుల గుడ్డలతో ఆకర్షణీయంగా అలంకరణ గ్రామం పురవీధుల గుండా మేళతాళలతోను డప్పులతోను ఊరేగింపుగా నిర్వహించారు.

# ఆస్తిపన్నుల వసూళ్లలో అక్రమ దందా..!!

(మొదటి పేజి తరువాయి)

నుండి వారి భవంతులను బట్టి 10 వేల రూపాయలు ఆ ఉద్యోగులకు అధికంగా చెల్లిస్తేనే ఆన్లైన్లో చెల్లింపులు జరుగుతాయని లేదంటే వారి జలగల్లా వదిలే ప్రసక్తే లేందంటున్నారని ఆయా వార్డు ప్రజలు వాపోతున్నారు. ప్రభుత రాయితీ అందించిందని సంబర పడాలో లేక కింది స్థాయి ఉద్యోగులు చేతివాటానికి ఆందోళన చెందాలో అంతుపట్టడంలేదు..

**పన్ను వసూళ్లలో వెనకంజ.. :** ఆస్తి పనుల వసూళ్లలో ఎమ్మిగనూరు మున్సిపల్ రాష్ట్రంలో 30వ స్థానంలో ఉంది అంటే దీనిని బట్టి అర్థం అవుతుంది . ఇలా అధికంగా వసూళ్ల పర్వానికి సిబ్బంది పూనుకోవడంతో గడువు ముగియ వస్తున్నా 70 శాతం పన్నులు చెల్లించడానికి పట్టణ ప్రజలు ముందుకు రావడంలేదంటే వారు చేస్తున్న దందాలు ఏపాటివో అర్థం అవుతుంది.. అస్తి పన్ను వసూళ్ల జాప్యంపై అధికార పార్టీ ఫ్లోర్లీడర్ మున్సిపల్ సమావేశంలో మండిపడిన విషయం సూర్య పాఠకులకు విదితమే.. **ఆక్రమ వసూళ్లను అరికట్టాలి.. :** మున్సిపల్ కార్యాలయంలో రెవిన్యూ విభాగంలో ఒకరు చేస్తున్న అక్రమ దందాకు చాలా చెడ్డపేరు వచ్చి పడుతుంది. సహచర ఉద్యోగుల దగ్గర సైతం డిమాండ్ నోటీస్ కంటే అధికంగా సొమ్ములు చెల్లించాలనే మాటలు మాట్లాడారు అంటే ఆవార్డు సచివాలయ ఉద్యోగులు చేతివాటం ఎంత దారుణంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు ఇలా అక్రమంగా అధికంగా పన్నులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు ఎవరు తీసుకుంటారా అని పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రజా సంఘాలు సైతం ఎన్నోసార్లు దర్నాలు చేపట్టినా ప్రయోజనం లేదంటున్నాయి..

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని భాస్కరాపురం గ్రామంలో బోమ మద్దిలేటి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గోవిందు మద్దిలేటి పార్థివ దేహానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. గోవిందు ఆధ్వర్యంలో మృతి చెందిన బోయ మద్దిలేటి కుటుంబానికి సర్పంచ్ యూత్ రూ. 5000లను గ్రామానికి చెందిన బోయ జయరాముడు రూ. 5000 మొత్తం రూ. 10000 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని భయపడవద్దని ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, అంకన్న, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:**అవోపా మహి ళ విభాగ్ వారిచే స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు బుధవారం సిమెం టు బల్లలు ఏర్పాటు చేయడము జరిగింది. బైసాని ఉమా, రవి ప్రకాష్ల వివాహ మహోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద రూ.8000/- విలువగల రెండు సిమెంట్ బల్లలు అవోపా మహిళా విభాగం శాశ్విత సేవానిధి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ బల్లలు ప్రయాణికులకుఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ శ్రీనివాసులు ఆవుప వారి సేవలను కొనియా డారు. సిమెంట్ బండలను అందజేసిన బైసాని రవి ప్రకాష్ దంపతులను, ఆవొపా వారి ధాత్వత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాత్యాయని, శ్రీదేవి, లలిత, లక్ష్మి, యశోద, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బసవ జయంతి వేడుకలు



బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**మంత్రాలయం టౌన్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో జంగమ మహేశ్వర్లు, వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పాత ఊరిలో కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో బసవజయంతి వేడుకలను పురస్కరించుకొని జంగమ మహేశ్వర్లు వీరశైవ లింగాయితుల ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం పంచామృతాభిషేకం, మహా రుద్రాభిషేకం నిర్వహించి మహా మంగళహారతులు ఇచ్చారు. జంగమ మహేశ్వర్లు వీరశైవ లింగాయతుల ఆరాధ్య దైవమైన విశ్వ గురువు బసవేశ్వర స్వామి చిత్ర పటాన్ని ప్రత్యేకంగా తయారు చేసిన వాహనంలో ఉంచి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మహిళలు, చిన్నారులు కళశములతో రాగా, మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు నడుమ యువకులు నంది కొలాటాలతో పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు. ఆయోధ్య రామయ్య కూడలి, రాఘవేంద్ర కూడలి మీదుగా పురవీధులగుండా వైభవంగా ఊరేగిస్తూ, రామలింగేశ్వరస్వామి ఆలయం చేరుకున్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూలింటి చంద్రశేఖర్ గౌడ్, ఆడిటర్ శంకర్‌స్వామి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ గౌడ్, మెడికల్ కోటేశ్వర స్వామి, మల్లికార్జున గౌడ్, వీరేషే, ఓం నమః శివాయా, బండి మల్లి, ఎల్లా లింగస్వామి, టెంకాయల బసవరాజు గౌడ్, బిచ్చలి రమేష్ గౌడ్, జంగమ మహేశ్వర్లు, వీరశైవ లింగాయతులు అధిక సంఖ్యలో పాల్గొని బసవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ఎస్.ఐ శివాంజులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మసీదు స్థలాన్ని ఆక్రమించిన వారు వెంటనే ఖాళీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముస్తాక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మసీదు స్థలాన్ని ఆక్రమించిన వారు వెంటనే ఖాళీ చేయాలని మసీదు కమిటీ అధ్యక్షులు ముస్తాక్ అన్నారు. బుధవారం నంద్యాల గాంధీచౌక్‌లో మసీదు కమిటీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో 2010లో మసీదు స్థలాన్ని బషీర్ అనే వ్యక్తికి మొదట లీజుకు ఇవ్వడం జరిగిందని అన్నారు. లీజుకు తీసుకున్న అతను మూడేళ్ళు పూర్తి అయ్యాయని, ఇప్పటి వరకు 12 ఏళ్ళు అవుతున్నా బాడుగ చెల్లించలేదని అన్నారు. నేడు పలు పత్రికల్లో మేమే దౌర్జన్యం చేసినట్లుగా వ్రాయడం హాస్యస్పందంగా ఉందని అన్నారు. ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి మసీదు అబివృద్ధికి వినియోగించుకోవాలని చూస్తున్నామని అన్నారు. ఆ స్థలం తమ తాతగారు ఇచ్చిందేనని అన్నారు. తాము లీగల్‌గా వెళ్ళి తమ స్థలాన్ని స్వాధీన పరుచుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలిసింగ్‌తో ప్రజలకు భద్రత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో భాగంగా జిల్లాలో విజుబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తున్నట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ అధికారులు వారి స్టేషన్ల పరిధిలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. అనుమానితులను విచారించి వారి వేలిముద్రలను, మొబైల్‌లను టెక్స్ డివైజ్ ద్వారా పరిశీలించారు. సైబర్ క్రైం నేరాలపై, రోడ్డ ప్రమాదాలపై, రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణీకులను తరలిస్తే చర్యలు తప్పదని అన్నారు. రహదారి నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన నగరంలోని బళ్లారి చౌరస్తా సమీపంలో బుధవారం వేకువజామున చోటు చేసుకుంది. ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా తరిగోపుల గ్రామానికి చెందిన మండ్ల పరవురాముడు నగరంలోని సాయికృష్ణ డిగ్రీ కాలేజీకి కొద్ది దూరంలో రూంలో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం వేకువజామున 3.30గంటలకు హైదరాబాద్ వైపు నుండి కర్నూలుకు వచ్చే సర్వీసు రోడ్డులో బళ్లారి చౌరస్తాలోని ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక వైపు గల రోడ్డుపై ఏపి 39క్యూజె 9687 షైన్‌వాహనంపై పరశురాముడు, అతని స్నేహితుడు ఇద్దరు కలిసి ప్రయాణిస్తుండగా రోడ్డుకు అడ్డంగా కుక్క రావడంతో దానిని తప్పించబోయి జారీ కిందపడడంతో బైక్ నడుపుతున్న పరశురాముడు(26) తలకు బలమైన గాయాలై మృతిచెందగా ఎల్లా నాయుడుకు స్వల్ప గాయాలు కాగా ప్రస్తుతం జిజిహెచ్ నందు చికిత్స పొందుతున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి బైక్ వెనక కూర్చున్న ఎల్లానాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఫోర్త్ టౌన్ పోలీసులు తెలిపారు.

## హిట్ అండ్ రన్ కేసులపై సమీక్ష



మాట్లాడుతున్న లీలా వెంకట శేప్రాది

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా జడ్జి, జిల్లా న్యా య సేవాధికార సంస్థ అధ్యక్షులు కబర్ధి ఆదే శాల మేరకు హిట్ అం డ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో బుధవారం స్థానిక జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నందు సమీక్ష సమావేశం నిర్వహించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు కర్నూలు జిల్లా నందు 76, నంద్యాల జిల్లా నందు 38 హిట్ అండ్ రన్ కేసులు ప్రాసెస్‌లో కలవని తెలిపారు. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సరైన నష్ట పరిహారం ఇప్పించాలని లీలా వెంకట శేషాద్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక కర్నూలు రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ బారతి చవాన్, కర్నూలు జిల్లా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, డిసిఆర్‌బి, సిఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అబ్బీపురం గ్రామంలో వైభవంగా పెద్దమ్మతల్లి దేవర

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలం లోని అబ్బీపురం గ్రామంలో శ్రీ మూలపెద్దమ్మ తల్లి దేవర ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన ఉత్సవాలు బుధవారం సాయంత్రం వరకు కొనసాగాయి. అమ్మవారి ప్రతిమను అందంగా అలంకరించి ఉత్సవం నిర్వహించి గ్రామంలోని బొడ్రాయి వద్ద తాత్కాలిక మందిరంలో కొలువు తీర్చారు. అనంతరం ప్రత్యేక అలంకారాలు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారికి విశేష పూజలను, బోనాలను సమర్పించారు. అబ్బీపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా బంధు మిత్రుల జన సందోహంతో తిరునాలను తలపించింది. ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. దేవర సందర్భంగా మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తమ సిబ్బందితో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డాక్టర్ అనుగోలు సంజీవరాయుడికి ఆహ్వానం

**డోన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ జాతీయ ఏఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్యవేదిక శ్రీశ్రీ కళావేదిక వారు ఏలూరులో మే నెల 10, 11వ తేదిలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో పాల్గొని తమ సాహిత్య ప్రతిభను ప్రదర్శించి తా మిచ్చు శ్రీశ్రీ ప్రతిభా పురస్కారమును స్వీకరించి సభను జయప్రదం చేయమని కోరుతూ ఆ సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కళావేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జె. ఈశ్వరీభూషణం, సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారధిలు పంపిన ఆహ్వాన పత్రికను నంద్యాల జిల్లా, డోన్ మండలం, గోసానిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేస్తున్న కవి, రచయిత, ప్రజా గాయకుడు, సామాజికవేత్త, సాహితీవేత్త డాక్టర్ అనుగోలు సంజీవరాయుడు బుధవారం అందుకున్నారు. ఈయన తెలుగుభాష పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న కృషివలుడు, సామాజిక స్పృహకలిగిన వ్యక్తి. అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. ఈ ప్రపంచ తెలుగు సాహిత్య సంబరాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన సంస్థ సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ డాక్టర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారధిలకు డాక్టర్ అనుగోలు సంజీవరాయుడు హృదయపూర్వక ధన్యవాదాల తెలిపారు.



## మున్నెప్ప నాయక్ తాండాలో పర్యటించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**అవుకుమేజర్,న్యూస్:** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కొండమనాయునిపల్లె మజార మున్నెప్ప నాయక్ తాండాలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పర్యటించారు. మారుమూల గ్రామమైన మునెప్పనాయక్ తాండాలో ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి గ్రామస్థులతో సుగాలి మహిళలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎంపి హామి ఇచ్చారు. అదే గ్రామంలో రాయలసీమ ఉద్యమ యువనాయకులు సీమ కృష్ణ సోదరుడు వెంకటేష్ నాయక్, భాగ్యలక్ష్మి బాయిల వివాహాల్లో ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. చాంపవత్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని గ్రామస్థులతో ఎంపి బైరెడ్డి శబరి ఆప్యాయతగా పలకరించి వారి విన్నపాలు విన్నారు.

## ఉద్యాన పంటల సాగు పై రైతులు అవగాహన పెంచుకోవాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఉద్యాన పంటల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని కొమరోలు, సోమయాజులపల్లె గ్రామ పంచాయతీలలోని రైతులతో ఎంపిడిఓ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుతో రైతులకు సుదీర్ఘకాల ఆదాయం వస్తుందని అందుకు అనుగుణంగా ఆసక్తి గల రైతులు ఉద్యాన పంటల సాగుకు ముందుకు రావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మద్దేశ్వరయ్య, కొమరోలు సర్పంచ్ రామచంద్రుడు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

సూర్య
www.suryaa.com



# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ

## – ఏపీయూడబ్ల్యుజే ప్రైవేటు పాఠశాలల సంయుక్త నిర్ణయం



మాట్లాడుతున్న ఏపీయుడబ్ల్యుజే ప్రతినిధులు



ఫీజు రాయితీని అందిస్తామని ప్రకటిస్తున్న యాజమాన్యాలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** రానున్న విద్యాసంవత్సరంలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తామని నంద్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగీకరించాయి. ఏపీయుడబ్ల్యుజే నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో బుధవారం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏపీయుఎస్ఎంఏ) ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. ముందుగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఏలాంటి జీత భత్యాలు ఉండవని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ప్రకటనల కమీషన్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్, రాయలసీమ అధ్యక్షుడు దండె దస్తగిరి, పడకండ్ల సుబ్రహ్మణ్యం, భాస్కర్, దస్తగిరిలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వచ్చిన ఏపీయుడబ్ల్యుజే ప్రతిపాదనను బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు స్వాగతిసున్నాయని అన్నారు. బడ్జెట్ పాఠశాలలను ఎంతో కష్టంతో యాజమాన్యాలు నడుపుతున్నాయని, పాత్రికేయులు సహృదయంతో సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులే బడ్జెట్ పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు మధు బాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పోరేట్ పాఠశాలలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించాలని కోరారు. ప్రతి ఏడాది కొన్ని యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల పాత్రికేయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రాయితీ విషయానికి వచ్చే సరికి కొన్ని యాజమాన్యాలు సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. గత డీఈవో సుధాకర్‌రెడ్డి, ప్రస్తుత డీఈవో జనార్ధన్‌రెడ్డిలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించే అంశంపై స్పష్టతలేని ప్రొసిడింగ్స్‌ను ఇవ్వడం వల్ల గత ఏడాది పాత్రికేయుల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అందుబాటులోకి రాకపోవడం దారుణమని అన్నారు. ఈ ఏడాది ఒక ప్రణాళిక బద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్ణయించాలని జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలైన నారాయణ, చైతన్య, భాష్యం, అలాగే ఎస్‌డీఆర్, గుడ్‌షెప్పర్డ్, ఎల్‌కేఆర్ యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఏపీయుడబ్ల్యుజే సభ్యుల పిల్లలు చదివే పాఠశాలల యాజమాన్యాలకు తమ అసోసియేషన్ తరుపున దరఖాస్తు అందించాలన్న బడ్జెట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతిపాదనల మేరకు ఆయా యాజమాన్యాలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో కొంత మేర ఉచిత విద్య అందించాల్సి ఉంటుందని, ఆ జాబితాలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ అందిస్తే పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నింపినవారు అవుతారన్నారు. ఈ సమావేశంలో ఎపియూడ బ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, విజయ్‌కుమార్, నారాయణ పాండే, కాంట్రాక్టర్ ఆరీఫ్, నాగేశ్వరరెడ్డి, దైవాదీనం, నెరవాటి రోహిత్, బోగేశ్వరరెడ్డి, వాసవి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# రామ్ హెల్త్ క్లినిక్ అల్ట్రాసౌండ్‌ను స్కానింగ్ ఆకస్మిక తనిఖీ



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ రఘు నగరంలోని రామ్ హెల్త్ క్లినిక్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యూవల్‌కు సంబంధించిన ధృవపత్రాలను పరిశీలించారు. అనంతరం స్కానింట్ సెంటర్లలో మిషన్లు రిజిస్టర్‌లో నమోదు, వాటి వరుస సంఖ్య, తయారీ కంపెనీల పేర్లను సరిపోల్చి చూశారు. స్కానింగ్ చేయించుకున్న గర్భిణీల నమోదు రిజిస్టర్, లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని తెలిపే బోర్డులను అక్కడ ప్రదర్శించారా లేదా అని పరిశీలించారు. గర్భిణుల పూర్తి సమాచారం తీసుకుని ఫామ్ ఎఫ్‌లో సంతకం వివరాలు నమోదు చేయాలన్నారు. ఫారం ఎఫ్ తప్పకుండ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేద చట్టానికి సంబంధించిన పోస్టర్లను రెసిప్షన్‌లో, స్కాన్ మెషిన్ ఉన్న రూంలో ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఏక్తా రెడ్డి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంప్‌లు ఉండేలా చర్యలు చేపట్టండి

## – డిఆర్‌ఓ సి వెంకట నారాయణమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిలోనూ ర్యాంప్‌లు ఉండేవిధంగా చర్యలు చేపడతామని డిఆర్‌ఓ సి వెంకట నారాయణమ్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శారీరక వికలాంగులకు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు అప్రూవ్ చేసేవి చాలా పెండింగ్‌లో ఉన్నాయని మెంబర్లు తన దృష్టికి తీసుకుని వచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని డిఆర్‌ఓ తెలిపారు. జిల్లా స్థాయి వైకల్య కమిటీ సమావేశాన్ని 6నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డిఆర్‌ఓ తెలిపారు. మెంబర్లు తన దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి సమస్యని పరిశీలించి వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా, ఎల్డిఎం రామచంద్రరావు, జిల్లా స్థాయి వైకల్య కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో స్పటికలింగ ప్రతిష్ఠాపన





**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వీరశైవ లింగాయత్‌ల ఆరాధ్యుడు.... శివయ్యకు వాహనంగా సేవలందిస్తున్న శ్రీబసవేశ్వర స్వామి 892వ జయంతి వేడుకలు మహావేడుకగా కొనసాగాయి. పట్టణంలోని బైర్మల్‌వీధిలో వెలసిన శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో వేద పండితులు శశిభూషణ్ సిద్ధాంతి ఆచార్యత్వంలో నిర్వహించగా ఆలయ ధర్మకర్తలు శివానందప్ప, అమర్‌నాథప్ప కుటుంబం ఆధ్వర్యంలో వీరశైవ మతానికి చెందిన వీరశైవ లింగాయత్‌లు ఎంతో వైభవంగా స్వామివారికి పూజాదికాలు నిర్వహించగా ఆలయంలో నూతనంగా స్పటిక లింగ ప్రతిష్టతో పాటు శ్రీవల్లీదేవసన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహాల విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా శ్రీబసవేశ్వరస్వామి జయంతిని అధికారికంగా ప్రకటించడం సంతోషించదగ్గ విషయం కాగా, ఆలయంలో స్వామివారికి ఎంతో భక్తిశ్రద్ధలతో మహా వేడుకలు నిర్వహించారు. ఆలయంలో మూడు రోజుల నుంచి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా చివరి రోజు ఎంతో శుభదినం కావడంతో బుధవారం జయంతి ఉత్సవాలు, అక్షయ తృతీయ, విగ్రహ ప్రతిష్టా ఉత్సవాలు ఘనంగా చేశారు. సాయంత్రం వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటాన్నిత ఊరేగింపుగా గ్రామోత్సవం చేశారు. మహిళలు కోలాటం వేస్తుండగా....నందికోల సేవతో అత్యంత వైభవంగా స్వామివారి గ్రామోత్సవం కొనసాగింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో ఫలహారం ఏర్పాటు చేశారు.

# ఐఎఎస్ అకాడమితో శ్రీరామకృష్ణ విద్యా కళాశాల ఒప్పందం



ఐఎఎస్ అకాడమీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఒప్పంద పత్రంతో డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :హైదరాబాద్‌లోని ఐఎఎస్ అకాడ మీతో శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా మన ప్రాంత విద్యార్థులకు యుపిఎస్‌సి, ఏపిపిఎస్‌సి వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల కోసం శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, ఇతర సేవలు అందించబడతాయని తెలిపారు. సుదూర ప్రాంతంలోని వారు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నయ్ వంటి నగరాలకు వెళ్లి శిక్షణ తీసుకోవడం అత్యంత వ్యయ ప్రయాసాలతో కూడుకున్నది అని దానిని తగ్గించడానికి శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల నంద్యాలలోని ఐఎఎస్ అకాడమి నిపుణులచే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించబడునని తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందన్నారు.

# సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## – కలెక్టర్ రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 4న నీట్ యుజి–2025పరీక్ష సందర్భంగా విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో ల్యాండ్ లైన్ నెంబర్ 08518 277305తో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3,4వ తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ హెల్ప్ డెస్క్ పని చేస్తుందన్నారు. విద్యార్థులకు ఏవైన సందేహాలు, ఇతరిత్ర సమాచారం కోసం హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

# పట్టణంలో ఎక్కువైన పారిశుద్ధ్య లోపం



ఉగ్రదాడిలో మృతి చెందిన వారిని నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ మాబున్నీసా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :నంద్యాల పట్టణంలోని శానిటేషన్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా పేర్కొన్నారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం చైర్‌పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి నిర్వహించారు. మొదటగా పహల్గాం మృతులకు సభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అజెండాలోని 10అంశాలపై చర్చించి వాటిలో 9అంశాలకు ఆమోదం తెలిపారు. ఒక అంశంపై చర్చించి రద్దు చేశారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ సాయిబాబా నగర్ నుంచి నాగులకట్ట వరకు 40అడుగుల రోడ్డును 60 అడుగుల వెడల్పు చేయుటకు వ్యతిరేకించారు. దీనిపై చైర్‌పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నూనెపల్లె రైల్వేస్టేషన్ రోడ్డు వెడల్పు చేయాలని కౌన్సిలర్ కృష్ణమోహన్‌కోరారు. వైయస్సార్ నగర్‌లో మున్సిపాలిటికి కేటాయించిన రిజర్వు స్థలాలను కొందరు కబ్జాచేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారని కౌన్సిలర్ సావిత్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలల క్రితం రోడ్డు వేస్తామని మంత్రి ఫరూక్‌చే టెంకాయకొట్టి కాలువలను, ఇంటిముందు ఉన్న మెట్లను పగులగొట్టారని కాని నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి రోడ్డు వేయలేదని 8వ వార్డు కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని డీఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టరుకు నోటీసులు ఇచ్చామని త్వరలో పనులు మొదలుపెడతారని తెలిపారు.


నివాళులర్పిస్తున్న కౌన్సిల్ సభ్యులు

18,19 వార్డు సచివాయాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని అక్కడ శానిటేషన్ చెత్తాచెదారం వేయడం వల్ల కుక్కలు కాపురాలు చేస్తున్నాయని కౌన్సిలర్ సభా దృష్టికి తెచ్చారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. ఈసమావేశంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఎంఈ గురప్ప యాదవ్, డీఈలు, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి, రిజ్వాన, మురలీధర్ లక్ష్మీనారాయణ, శివప్రసాదరెడ్డి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

## – డీఎఫ్‌వో అనురాగ్ మీనాన్



**మహానంది, మేజర్‌న్యూస్ :** నల్లమల అడవిలో జీవించే వన్య ప్రాణాలు ఎండాకాలంలో దాహార్థి కోసం అడవిని వదిలి రాకుండా, వేటగాళ్ళ భారీన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు నంద్యాల జిల్లా డీఎఫ్‌వో అనురాగ్ మీనాన్ తెలిపారు. బుధవారం మహానంది పర్యావరణ కేంద్రంలో జిల్లా స్థాయి ఫారెస్టు అధికారులతో వన్య ప్రాణుల సంరక్షణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. వన్య ప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రాగునీటి కోసం చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ నీటి కొరకు వన్య ప్రాణులు అడవిని వదిలి గ్రామాలలోకి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించామని అన్నారు. నట్టఅడవిలో వన్య ప్రాణుల దాహార్తి కొరకు నీటిని నిల్వలు ఉంచేందుకు చేయాల్సిన ఏర్పాట్ల పాయింట్లను గుర్తించేందుకు చర్చించామని అన్నారు. త్వరలోనే నీటి నిల్వల ఏర్పాటును చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రేంజ్ ఆఫీసర్ దినేష్‌కుమార్‌రెడ్డి, రుద్రవరం రేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు, బండిఆత్మకూరు రేంజ్ ఆఫీసర్ జడెంజ, గుండ్ల బ్రహ్మేశ్వరం, చలమ ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ ఉదయ్ దీప్, డీఆర్‌వోలు, ఎఫ్‌డీవోలు, ఎఫ్ఎస్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

ః– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు

ః– పారిశుద్ధ్య తనిఖీదారులకు ఆత్మీయ వీడ్కోలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ ః**

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని నగరపాలక సంస్థ కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం నగరపాలకలో పారిశుద్ధ్య తనిఖీదారులుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన యూ హరినాథ్, యూ శ్రీనివాసులకు స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్‌లో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడి, ప్రోత్సహించిన కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ,, మేనేజర్ చిన్న రాముడు, ఆర్ఓ ఇశ్రాయేల్, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన వారితో కమీషనర్,అదనపు కమీషనర్


మజ్జిగ పంపిణీ చేస్తున్న బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్త

# వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవీ జాగృతి నవనంది ఆధ్వర్యంలో అక్షయ తృతీయను పురష్కరించుకొని వేసవి తీవ్రత దృష్ట్యా డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత సహకారంతో నంద్యాల బైర్మల్ వీధి దీపక్ లాడ్జి దగ్గర మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాప్టర్ గర్నవర్ బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్త, నాగరాజు, కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ జాతరలో పాల్గొన్న మంత్రి ఫరూక్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గోస్పాడు మండలం యాళ్ళూరులో పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా టీడీపీ నాయకులు గంగుల శంకర్‌రెడ్డి ఆహ్వానం మేరకు దేవరలో రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మంత్రి ఫరూక్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరిగి టీడీపీ నాయకులను ఆప్యాయంగా పలకరించి వారి ఆతిధ్యాన్ని స్వీకరించారు. పెద్దమ్మ తల్లి దీవెనలు గ్రామంపై ఉండాలని అన్నారు. నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో నడిచే విధంగా పెద్దమ్మ తల్లి ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. మంత్రి వెంట గోస్పాడు, నంద్యాల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బసవ జయంతి వేడుకలు



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో బసవ జయంతి వేడుకలు వీరశైవ లింగాయత కులబాంధవుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగిలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో వెలసిన శ్రీశంకర లింగేశ్వ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, వెండికవచ అలంకరణ, ఆకుపూజ, మహా మంగళారతి వంటి పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీబసవేశ్వరస్వామి చిత్రపటానికి, ఎద్దులకు యస్ఐ హనుంతరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే పురవీధులుగుండా ర్యాలీగా వెళ్ళి బసవేశ్వస్వామి వేషాధారణలో భక్తులు వివిధ విన్యాసాలను చేపట్టడం జరిగింది. అలాగే నందికోలు ఆడిస్తూ తిరిగి దేవాలయం దగ్గరకు చేరుకుంది. ఈకార్యక్రమంలో వీరశైవ కుల బాంధవులు ముకిటి వీరేష్, ఉపాధ్యాయులు రాజమౌళి, బెట్టన్నగౌడు, ఉమేష్‌గౌడు,అయ్యన్నగౌడు, మూర్తిగౌడు, బసవరాజుగౌడు, జీరుమల్లి, మట్టి విజయ్, శివ పాల్గొన్నారు.

# సర్వేలో భూములు తక్కువ వస్తే ఆందోళన చెందవద్దు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** భూములను సర్వే చేసే సమయంలో ఒకరికి తక్కువ భూమి మరోకరికి ఎక్కువ భూమి వచ్చిందని రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్నింటి ని సరిచేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జరుగుతున్న భూ రీసర్వే పనులకు ఆయన పరిశీలిం చేందుకు వచ్చారు. రికార్డులను తనిఖీ చేశారు. విధులకు ఆలష్యంగా వచ్చిన ఉద్యోగుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను సర్వే సమ యంలో కొంత ఎక్కువ తక్కువ వచ్చి నట్లు సమస్య మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను తప్పక పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. గతంలో ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, సర్వేయర్ శ్రీనివాస రాజు, రీ సర్వే ఉప తహసీల్దార్ శిరీషా, పలు గ్రామాల వీఆరలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

**ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లుమంజూరు చేయాలి :** పెద్దమరివీడు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల అందరికి ప్రభుత్వం ఇల్లుమంజూరు చేసి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని నేషనల్ హూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కర్నూలు జిల్లా చైర్మన్ అంజనయ్య డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం విజయవాడంలోని గ్రీవెన్ సెల్లో సీఎం కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన జిల్లా అధికారులు గ్రామంలో పేదలను సర్వే చేసి ఇండ్లు లేని వారికి ఇండ్లను నిర్మించి ఇస్తామని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ హామీ ఇచ్చారు.

# ఏసిబి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సోమన్న



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** కర్నూలు రేంజ్ ఏసిబి డిఎస్పీగా దివిటి సోమన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఏసిబి సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. దివిటి సోమన్నది అనంతపురం జిల్లా కనగానపల్లి మండలం వేపకుంట స్వగ్రామం. 1991లో ఎస్ఐ హోదాలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధుల్లో చేరారు. దివిటి సోమన్న ఎస్ఐగా క్రిష్ణగిరి, సంజామల, నందవరం, వెల్దుర్తి, పిటిసి అనంతపురం నందు ప్రమోషన్ పొందిన తరువాత సిఐగా సిఐడిలో ప్యాపిలి, ఆదోని తాలుకా, లక్ష్మిరెడ్డి పల్లిలో పనిచేశారు. 2020లో డిఎస్పీగా పదోన్నతి పొంది సిఐడి శాఖలో మరియు ఆదోని సబ్ డివిజన్‌లో విధులు నిర్వహించారు. నేడు కర్నూలు రేంజ్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుబాకాంక్షలు తెలిపారు.

# ఎగువ అహోబిలంలో సెల్వర్ కుత్తు ఉత్సవం





**ఆళ్లగడ్డ, మెజార్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిల క్షేత్రంలో వైశాఖ నృసింహ బ్రహ్మోత్సవంలో భాగంగా బుధవారం సాయంత్రం సెల్వర్ కుత్తు ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు నిత్య ఉత్సవమూర్తి ని ప్రత్యేకంగా అలంకరించి పూజలునిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల కుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

**- 20 లీటర్ల నాటు సారా స్వాధీనం - ఎక్సైజ్ సీఐ ఎస్ .ఆర్ .నాయక్**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా తయారు చేసిన , విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ ఎస్.ఆర్.నాయక్ హెచ్చరించారు. బుధవారం కర్నూలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీదేవి మరియు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.రామాంజనేయులు మరియు ఎస్.ఐ లు నందికొట్కూరు పట్టణంలోని నీలీ షికారి కాలనీలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులు జరిపిన దాడులలో సజ్జాని (50) అనే వ్యక్తి తన మోపెడ్ మీద తరలిస్తున్న (20) లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతోపాటు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడులలో ఎస్సైలు జఫరుల్లా, భాష్యం శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ ,కృపవర కుమారి, శంకర్ నాయక్, కానిస్టేబుల్ శివన్న, మధుసూదన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల పెంపకం చేపట్టాలి-విసి.రంగస్వామి



**సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న విసి. రంగస్వామి**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చెప్పటాలని విసి. రంగస్వామి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో అయన మాట్లాడుతూ మండలం లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికిపెద్ద పిటా వేయాలని అందుకు టిఏ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిదంగా ఇంకుడు గుంతలు, పంట గుంతలు నిర్మించాలను చెప్పటాలని రైతులకు అవగాహన కలిపించి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఉపాధి వేతన దారులతో కొలత ల ప్రకారం పని చేయించాలని అప్పుడే పనికి తగ్గ వేతనం అందుతుందని సూచించారు. పని ప్రదేశంలో త్రాగునీరు అందించలాని సూచించారు. విసి. రంగస్వామి,టిఏలు,ఎఫ్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి



**డీఎల్పీవో కు వినతి పత్రం అందజేస్తున్న హెచ్ కైరవాడి గ్రామ మహిళలు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన మహిళలు బుధవారం ఆదోని డీఎల్పీవో నూర్జహన్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతుగతకొంతకాలంగా గ్రామంలోని కొన్ని కాలనీలకు సకాలం లో కొళాయిలకు తాగునీరు అందడం లేదని వారు తెలిపారు. నీరు విడుదల అయినప్పటికి కొంది సమయం కూడా నీరు రావడం లేదన్నారు. పంచా యతీ అధికారుల జాప్యం కారణంగా నీటి విడుదలలో జాప్యం జర లగుతుందన్నారు. హంద్రీ నదిలో ఇసుకను అక్రమంగ తరలిస్తుండటం కారణంగా భూగర్భజలాలు అడుగం టిపోయాయని గ్రామస్థులు తెలుపుతున్నారు. ఇందుకు స్పందించిన డీఎల్పీవో నూర్జహన్ గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలు ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలి.. డా.జి. అమర్నాథ్



**తుగ్గలి, మేజర్న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులైన కీలనొప్పులు, చర్మ వ్యాధులు, గ్యాస్ట్రిక్ సమస్యలు పైల్స్ మరియు ఫిస్టులా అంతే కాకుండా పిల్లలో వచ్చే ఎనీమియా ప్రసవించిన స్త్రీలలో పాలు పడకపోవడం వంటి సమస్యలకు ఆయుర్వేదము ఇంత కన్నా పని చేస్తుందని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ తెలిపారు. తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ ఆయుర్వేద డిస్పెన్సరీ లో సేవలుంపొందలని ప్రతి రోజు ఉదయం 9 నుండి 4 వరకు అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరు ఈ సేవలను తెలుసుకోవాలన్నారు. మరియు త్వరలో మన ఆయుర్వేద డిపెన్సరీలో అన్ని రకాల ఆయుర్వేద మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఎండా కాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తగినన్ని నీరు మరియు ఓ ఆర్ ఎస్ ద్రవం తీసుకోవాలని.. తెల్లని పలుచటి దుస్తులు ధరించాలని. వీలైనంత వరకు పనులన్నింటినీ ఉదయం లేదా సాయంత్రం సమయాలలో పూర్తిచేసుకోవాలని తెలిపారు. కళ్ళు తిరగటం వాంతులు విరేచనాలు జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వారు తెలిపారు.

# ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**– ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గోపాల్**



**గృహాలను పరిశీలిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గోపాల్**

**సంజామలమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన సంజామలలోని జగనన్న కాలనీలో మంజూరైన ఎన్.టి.ఆర్ హౌసింగ్ లబ్దిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గోపాల్ అన్నారు. మండల పరిధిలోని ఆర్.లింగందిన్నె, పేరుసోమల, రామిరెడ్డిపల్లె గ్రామాలలో ఉన్న కాలనీలను బుధవారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరిగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకుంటే హౌసింగ్ బిల్లులు అందుతాయని అన్నారు. ప్రభుత్వం నుంచి అదనంగా వచ్చే బిల్లులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణాల కోసం బి.సి, ఎస్సీలకు రూ. 50,000/-, ఎస్టీలకు రూ. 75,000 /- అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఈ బాలచంద్రుడు, వర్క్ ఇన్స్పెక్టర్, ఇంజీనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఫిజియో డాక్టర్ కు అంతర్జాతీయ హెల్త్కేర్ అచీవర్స్ ఎక్సలెన్స్ అవార్డు

**-అంతర్జాతీయ హెల్త్కేర్ అచీవర్స్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఫిజియోథెరపిస్ట్ మరియు సైకాలజిస్ట్ డా. శివ బాలి రెడ్డి కాటసాని**



**అవార్డు అందుకుంటున్న డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**నంద్యాలకు చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ మరియు సైకాలజిస్ట్ అయిన డా. శివ బాలి రెడ్డి కాటసాని చేస్తున్న అత్యుత్తమ సేవలను గుర్తించి అంతర్జాతీయ హెల్త్కేర్ అచీవర్స్ ఎక్సలెన్స్ అవార్డును విశాఖపట్నం లో ప్రెస్ క్లబ్ వెల్ఫర్ ఫౌండేషన్ బుధవారం నిర్వహించిన సన్మాన సభలో ఉత్తమ ఫిజియో మరియు సైకాలజిస్ట్ అవార్డుతో సత్కరించారని ఐ.ఏ.పి. నంద్యాల కన్వీనర్డాక్టర్ రోహిణి విజయ్ తెలిపారు. డా. శివబాలిరెడ్డి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి సంబంధించి అనేక వినూత్న విధానాలతో,సమగ్ర చికిత్సా విధానాలను అందిస్తూ, ఫిజియోథెరపీ, సైకాలజీ రంగాల్లో సాంకేతిక నైపుణ్యం, పరిశోధనలకు ఈ అవార్డు రావడం గర్వం చదగ్గ విషయం అని నంద్యాల ఐ.ఏ.పి సెక్రటరీ డాక్టర్ జగదీశ్వర రెడ్డి తెలియజేశారు. డాక్టర్ శివబాలిరెడ్డి ఆరోగ్య పరిరక్షణ రంగంలో ప్రాముఖ్యమైన ఈ అవా ర్డు, వైద్య సేవల్లో ఉత్తమ నిబద్ధత, సేవా దృక్పథానికి గుర్తింపుగా గౌరవించబడే ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రతిభకు, సేవాభావానికి గౌరవం లభించిందనీ, ఇది కేవలం వ్యక్తిగత గౌరవంమే కాక, ఫిజియోథెరపీ మరియు సైకాలజీ వైద్యరంగానికి గుర్తింపు తీసుకు రావడంలో కీలకంగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. డా. శివ బాలి రెడ్డికి ఈ పురస్కారం అందిన సందర్భంగా ప్రైమ్ న్యూరో రిహ్యాబిలిటేషన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజారెడ్డి,భారతి సన్న పురెడ్డి, సెవెన్ హిల్స్ మరియు కాత్యాయని మెడికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి కుమార్, ఫిజియోథెరపీ డా. లక్ష్మణ్,చరణ్,ఫిజియో వైద్యులు,కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మవార్ల ఆశీస్సులు నియోజవర్గ ప్రజలకు ఉండాలి.. గిత్త

**- అల్లూరులో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ - కార్యక్రమంలో మాండ్ర**
**- సవారమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నియోజవర్గ ప్రజలకుశ్రీ సవారమ్మ, శ్రీ సుంకుల పరమేశ్వరి , శ్రీ ఎల్లమ్మ తల్లుల చల్లని దీవెనలు ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ సుంకులాపరమేశ్వరి, శ్రీ సవారమ్మ , శ్రీ ఎల్లమ్మ అమ్మవార్లను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు శాలువా కప్పి సన్మానించారు.

# నామకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**నామకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**

**తుగ్గలి, మేజర్న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలికు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు స్వర్గీయ ప్రహ్లాద రెడ్డి ,మాజీ సింగల్ విండో అధ్యక్షురాలు విజయలక్ష్మి దంపతుల కుమార్తె లక్ష్మీ సౌందర్య, అల్లుడు సుదర్శన్ రెడ్డి ల కుమార్తె కు బుధవారం నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు స్థానిక వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లు స్వాగతం పలికి ఆహ్వానించారు. అలాగే ఈ కార్యక్రమానికి వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, వైసీపీ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు హాజరై నామకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

సి. బెలగల్ మండలంలో బుధవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేక ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో భాగంగా ముస్లిం పర్సనల్ లాబోర్డు ఉమ్మడి నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వం వైఖరి ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసి బిల్లు వెనకి తీసుకోవాలని ముస్లింల లా బోర్డు తీర్పు మేరకు సి. బెళగల్ మండలంలో ముస్లింలు తమ గృహలలో విద్యుత్ లైట్లను 15 నిమిషాలు ఆఫ్ చేసి మౌనం పాటించి నరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఖాజీ మౌలానా ఇలియాస్ సాబ్. ముస్లిం మండల అధ్యక్షులు యస్.యం భాష, ఉపసర్పంచ్ యస్.యం ఇబ్రహీం. ముస్లిం గ్రామపెద్దలుముస్లింప్రజలుతదితరులు పాల్గొన్నారు.



**వక్ఫ్సవరణ చట్టం కు వ్యతిరేకం లైట్స్ ఆఫ్ చేసి నిరసన వ్యక్తం చేసిన సి.బెళగల్ ముస్లింలు**

# కృష్ణగిరి తహశీల్దార్ పదవీ విరమణ



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దేవ చంద్రశేఖర్ పదవీ విరమణ పొందారు.కృష్ణగిరి తహశీల్దార్ దేవ చంద్రశేఖర్ పదవీ విరమణ సందర్భంగా కృష్ణగిరి మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్‌రాజు అధ్యక్షతన పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేయు చున్న తహశీల్దార్ దేవ చంద్రశేఖర్‌ను ఆయన సతీమణిని పలువురు శాలువలు ,పులమాలలతో ఘనంగా సన్మానించారు.గోనెగండ్ల ఎమ్మిగనూరు ఇంకా పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు తహశీల్దార్ సేవలను కొనియాడారు. 35 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అధికారుల మన్ననలను పొందారని పలువురు పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పదవీ విరమణ ఉద్యోగులు,సీనియర్ క్లర్క్ రాజ శేఖర్‌రెడ్డి, విఆర్ఓలు వెంకటేశ్వర్లు,నారాయణ,కె ప్రహ్లాద,నాగరత్నమ్మ,గిడ్డయ్య,అయ్యన్న శ్రీధర్,వెంకటేశ్వర్లు,డీలర్ల సంఘం నాయకులు కె.నారాయణ,ఏ.వెంకటేశ్వరరెడ్డి,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# కౌమారదశలో బాలబాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధవహించాలి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నివసించే కౌమారదశలో ఉన్న ప్రతి బాలబాలికలు తమ తమ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ద వహించేటట్లు చూడాలని పెద్దకడుబూరు మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్లు విజయకుమారి. గోవిందమ్మ అంగన్వాడీ కార్యకర్తలుఆషావర్కర్లకు సూచించారు. బుధవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన కిషోర్ వికాసంపై అంగన్వాడీ. ఆషావర్కర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు పలువురు అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాల బాలికలు18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కర వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగునే వారుక్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని. అధేవిధంగా స్నానం కూడా ఆచారించాలని వారు తెలిపారు. అదే విధంగా బాలురు కూడా ప్రతి నిత్యం స్నానాలు చేస్తూ ఉండాలి. వ్యాయామం చేయడం వలన మంచి ఆరోగ్యంగా ఉంటారనిపళ్ళును కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దంతాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు శరీరక ప్రభావంపెఉంటుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆషావర్కర్ల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ విజయ కుమారి. గోవిందమ్మ

# నేటి నుండి కళారాధన ఉచిత శిక్షణా శిబిరం



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు "కళా సాధన -20 25"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్‌లు శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో ఏర్పాట్లపై బుధవారం కళారాధన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని, వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం,చక్కటి చేతిరాత ,హస్తకళలు, సోప్ కార్వింగ్,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికలప్రదర్శనలురూపొందించాలని సూచించారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని, శిబిరంలో శిక్షణ పొందడానికి,ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదనీ, అవసరమైన అన్ని ఏర్పాట్లు కళారాధన చేస్తుందని,ఈ రకంగా పూర్తి ఉచితంగా, ఇన్ని అంశాలలో, ఇంతమంది శిక్షకులతో గత 25 సంవత్సరాలలో కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాలు మినహాయించి 23 సంవత్సరాలు క్రమం తప్పకుండా నిర్వహించిన సంస్థ భారత దేశంలో కళారాధన మాత్రమేనని అన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.కళలు,క్రీడలుబాలలమానసిక,వ్యక్తిత్వవికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు మరియు శిబిరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని, ప్రజ్వల, మానస,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర,బాల స్వామి,శివకుమార్, సతీష్ ,మధు, రాజా, తరుణ్, సీతారాం,రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య, వెంకట రాజు, ఫణి సాయి, దామోదర్, సమీర్, శబరి, నిలయ్ రాజ్ పాల్గొన్నారు. ఇతర వివరాలకు ఫోన్లో సంప్రదించాలని సూచించారు. నెంబర్లు:8309735050,9959307424.

# ఘనంగా బసవస్వామి జయంతి వేడుకలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం బసవ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి ఆధ్వర్యంలో వీరశైవులు వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బసవవేశ్వరస్వామి చిత్రపటానికి పూల వేసి ప్రత్యేక పూజలు చేశారు. మానవులందరు దైవం దృష్టిలో సమానం అని అన్ని మతాలు ఒక్కటే నని సర్వ మానవ సౌభ్రాతృత్వన్ని బోధించిన మహనీయుడు బసవేశ్వరస్వామి అని వారు కొనియాడారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవులు, కురాకుల సురేష్ దంపతులు, పాల్గొన్నారు.



బసవ జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న వీరశైవులు

# కొనసాగుతున్న వేసవి పునశ్చరణ కార్యక్రమం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయంలో బుధవారం ఉచిత వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు దినపత్రికలు చదివిం చడం, కథలు చదివి వినిపించడం, ఆ కథలలో ఉన్న నీతిని వివరించడం జరిగిందని , తదుపరి చెస్( చదరంగం )ఆటల పోటీలను నిర్వహించి వాటిలో ఆట గెలుపునకు తోడ్పడే ప్రాథమిక మెలుకువలను విద్యార్థులకు వివరించడం జరిగిందని రికార్డ్ అసిస్టెంట్ ఆర్.ఈ.శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా ఎం సి వి. సుబ్బారావు, రిటైర్డ్ లైబ్రరీన్ డి.మునిస్వామి, అసిస్టెంట్ టీచర్ పి. శ్రీనివాసులు,ప్రైవేట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**ఆళ్లగడ్డ పట్టణంలోని సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ బి లీలా వెంకట శేషాద్రి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముద్దాయిలకు కావలసిన సౌకర్యాలను ఆరా తీశారు. భోజన వసతి, వైద్య సదుపాయం, అందుతుందా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాది అందరికీ ఉన్నారా అని తెలుసుకున్నారు. ఆర్థిక స్థోమత లేక న్యాయవాదిని నియమించుకోలేనివారికి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో ఉచిత న్యాయం పొందవచ్చున్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నట్లయితే జైల్లో ఉన్న న్యాయ సలహా కేంద్రం ద్వారా సాయం పొందవచ్చున్నారు. సబ్ జైల్లో పరిమితికి మించి ముద్దాయిలు ఉన్నారని జైలు సూపరిండెంట్‌కు తగిన సూచనలు ఇచ్చారు.సూపరిండెంట్ సెల్వంత్, ప్యానల్ న్యాయవాదులు షహనా బేగం, మెడికల్ ఆఫీసర్ నాగ మస్తాన్ తదితరులు ఉన్నారు.



ముద్దాయిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న జడ్జి

# మద్యం పట్టివేత కేసు నమోదు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని చిన్ననేలటూరు గ్రామంలో ఈడిగ నరసింహులు అనే వ్యక్తి మద్యం అమ్మకాలు జరుపుతుండటంతో ఆయనను అరెస్టు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు చిన్ననేలటూరు గ్రామానికి చెందిన ఈడిగ నరసింహులు గత కొంతకాలంగా అక్రమ మద్యం అమ్మకాలు జరునుతున్నాడు. అయితే ఈ సమాచరం పోలీసులకు చేరడంతో బుధవారం గ్రామంలో ఈడిగ నరసింహులు ఇంట్లో పోలీసులు సోదా చేయగా ఆయన దగ్గర ఆంధ్రకు చెందిన 39 బాటిళ్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# వడదెబ్బతో.. జర జాగ్రత్త..వైద్యాధికారిణి డాక్టర్ హరిత



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై సరైన జాగ్రత్తలు తీసుకోవాలని మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి వైద్యాధికారిణి డాక్టర్ హరిత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు బయటికి వెళ్లే సమయంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఇలా సూచించారు.గర్భిణులు, బాలింతలు, 10 సంవత్సరాల పిల్లలు, 60సంవత్సరాలు పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీలో వైద్యులను సంప్రదించాలన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బుధవారంనాడు బనగానపల్లె మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కీ.శే. జక్కపోగుల లింగమ్మ, కీ.శే. జక్కపోగుల ఉసేని కనిష్ట పుత్రుడు రాజేష్ కీర్తన వివాహం ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు నిర్వాహకుల అహ్వానం మేరకు బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బి.సి రాజారెడ్డి

# కొత్తకోటలో నూతన మందిర ప్రతిష్ఠ

కొత్తకోట గ్రామంలో నూతన మందిర ప్రతిష్టకు అలంకరించిన క్రీస్తు సంఘం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలోనేటి నుండి మూడు రోజులపాటు నూతన మందిర ప్రతిష్ఠ కార్యక్రమంనిర్వహించబడును. గ్రామంలో నూతనంగా నిర్మింపబడిన క్రీస్తు సంఘం నేటి నుండిమూడు రోజులపాటు 1,2,3 తేదీలలో మందిర ప్రతిష్ట మహిమకరంగా జరుగులాగున సంఘ పెద్దలు, మందిర ప్రతిష్ట నిర్వాహక కమిటీ, సంఘ పాస్టర్, గ్రామస్థులు ఏర్పాటు చేశామని తెలిపారు.

సూర్య
www.suryaa.com



## వైభవంగా శ్రీమఠంలో అక్షయ తృతీయ వేడుకలు



బృందావనానికి పూజలు నిర్వహిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో ఘనంగా అక్షయ తృతీయ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం మఠంలో చందన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పవిత్రమైన గంధపు ముద్దను ఊరేగింపుగా గర్భగుడి వైపు తీసుకెళ్లారు. రాయర మూల బృందావనానికి గంధలేపనం కార్యక్రమాన్ని ప్రారంభించి హెచ్‌హెచ్ స్వామీజీ బృందావనానికి మంగ ళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పవిత్ర గంధ లేపన కార్యక్రమం రాయర బృందావనానికి కాకుండా మఠంలోని పూర్వ సన్యాసుల బృందావనాలకు మంచాలమ్మ, ప్రాణదేవుడు, రుద్ర దేవుడు, ఇతర పవిత్ర బృందావనాలకు కూడ పూజలు నిర్వహించారు. మూల బృందావనానికి గంతలేపనం నిర్వహించారు. ఈ దివ్య సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన పవిత్ర సన్నిధిలో (దివ్య సన్నిధి)లో న్యాయ సుధా విద్యార్థుల 9వ బ్యాచ్ కోసం శ్రీ మఠం పీఠాదిపతి లాంఛనంగా శ్రీమన్నా న్యాయ సుధా పత్రాన్ని ప్రారంభించారు.

## అవుకు రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎంపి డాక్టర్ శబరి



రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ ఎం.పి శబరి

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలం అవుకు రిజర్వాయర్‌ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పరిశీలించారు. అవుకు రిజర్వాయర్ ఇరిగేషన్ జె.ఈ జయప్రకాష్ రెడ్డిని అవుకు రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితిని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అడిగి తెలుసుకున్నారు. పాత మూడు తూములలో రెండు బ్లాక్ చేయగా ఒక తూము నుంచి నీరు లీకేజి అవుతుందని రిజర్వాయర్ నిర్మాణం కెపాసిటి పెరగడంతో కొంత ఎత్తులో రెండు కొత్త తూములు ఏర్పాటు చేయడం జరిగిందని రిజర్వాయర్ లోపల మట్టికట్ట రాతి రివిట్‌మెంట్ కొంత కుంగిందని వాటి మరమ్మత్తులకు ప్రభుత్వానికి నివేదిక పంపమని అనుమతి రాగానే మరమ్మత్తు పనులు చేపడతామని ఇరిగేషన్ అధికారులు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి వివరించారు. అవుకు రిజర్వాయర్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఎంపి శబరి తెలిపారు.

# ఘనంగా శ్రీశ్రీ 116వ జయంతి వేడుకలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాకవి శ్రీశ్రీ 116వ జయంతి వేడుకలు బుధవారం నగరంలోని టీజీవి కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ముందుగా పలువురు కవులు, కళాకారులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ ఆధునిక సాహిత్యంలో విప్లవ సృష్టికర్త శ్రీశ్రీ అన్నారు. శ్రీశ్రీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా మొదట పనిచేసినా తర్వాత ఆయన కవిత్వం విప్లవ మార్గంలో నడిచి విప్లవ రచయితల సంఘానికి అధ్యక్షుడిగా కొనసాగారన్నారు. నాటికి-నేటికి ఆయన రచించిన మహా ప్రస్థానం ఒక అద్భుతమైన ఖండ కావ్యమన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కంగార మోహన్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వేత్త అయితే శ్రీశ్రీ విప్లవవాదిగా ఉన్న వారిద్దరి మధ్య సాహిత్యంపై సత్సంబంధాలు కొనసాగాయన్నారు. శ్రీశ్రీ కవిత్వాన్ని పద్యమార్గంలో నుంచి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వచన కవితలు కొనసాగించారన్నారు. అంతకుముందు కళాక్షేత్రం కార్యదర్శి మహమ్మద్ మియాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కె బాల వెంకటేశ్వర్లు, మహమ్మద్ మియా, బవసరాజులు శ్రీశ్రీ రచించిన అనేక చిత్రాల్లోని పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం సభ్యులు ఈశ్వరయ్య, సంఘ ఆంజనేయులు యాగంటి, సురప్ప, కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




శ్రీశ్రీకి శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

## బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణం కేసీకెనాల్ కాంపౌండ్‌లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటు కోసం పునరుద్ధరించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వమించనున్న రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, ఈ మేరకు పునరుద్ధరించిన భవనాన్ని పరిశీంచి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సంబంధిత ఇంజనీర్, రెడ్ క్రాస్ సోసైటీ సిబ్బందిని ఆదేశించారు. రక్త నిల్వ కేంద్రానికి అవసరమయ్యే నూతన పరికరాలను, రక్తం నిల్వ చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కమిటీ వైస్ చైర్మన్ మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.



పరికరాల గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రాజకుమారి

## కంచి స్వామివార్లకు మహానందీశ్వర స్వామి ప్రసాదం

**మహానంది, మేజర్‌న్యూస్ :** కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా శిష్య శ్రీకారం చేసిన సత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామిజీకి, శ్రీశంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామిజీకి మహానందీశ్వర స్వామి ప్రసాదం, తీర్థములను అందించారు. బుధవారం జగద్గురువు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతిగా శిష్య శ్రీకారం చేస్తున్న సందర్భంగా మహానంది క్షేత్రం నుంచి ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, హనుమంతు శర్మ, ఏఈవో మధులు వెళ్లి స్వామివార్లకు తీర్థ ప్రసాదాలను, జ్ఞాపికలను అందజేశారు.



స్వామివార్లకు జ్ఞాపికను, ప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

## రాజధాని నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్తు

### - టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాజధాని అమరావతి నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్దిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల 2న(రేపు) ప్రధాని నరేంద్రమోడీ రూ.43వేలకోట్ల పనులకు ప్రారంభోత్సవం చేయనున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. రూ.65వేల కోట్లతో 217స్క్వేర్ కి.మీలతో 8,352స్క్వేర్ కి.మీ విస్తీర్ణంలో రాజధాని అమరావతి రూపు దిద్దుకోబోతుందని తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుందన్నారు. అమరావతి ఫలాలు పేద వర్గాలకు అంది వారు సంతోషంగా జీవించేలా చేయాలన్నదే సిఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమాన అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ముందుకు వెళుతోందని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పాలిటెక్నిక్ కలాశాలలో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్-2025ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫర్ మైనార్టీస్ కళాశాల ప్రిన్సిపల్, పాలిసెట్-2025జిల్లా సమన్వయకర్త ఓ శ్రీధర్, జివి ఈశ్వర్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కర్నూలు,ఆదోని కేంద్రాలలో జరిగిన పరీక్షకు 7366మందికి గాను 6442మంది (87.45శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. పాలిసెట్-2025 కర్నూలు డిస్ట్రిక్ట్ అబ్జర్వర్‌గా ఎస్‌బిటిఇటి ఏపి నుంచి డిప్యూటీ డైరెక్టర్ డా.బి నాగేశ్వరరావు, టౌన్ అబ్జర్వర్ టి శ్రీనివాసులు హెచ్‌ఇసిఇఎస్ పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. కర్నూలులో పరీక్ష కేంద్రాల వద్ద కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మాంటిస్సోరి స్కూల్ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న డిఎస్పీ

## పదవీ విరమణ చేసిన జిల్లా పంచాయతీ అధికారికి వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పంచాయతీ రాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమ శిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోనిఇ నేషనల్ పీజీ కళాశాలలోని సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుతీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగు నెలల నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో పాల్గొని పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ముందుండి నడిపించారని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, డీఎల్‌పీవో శివారెడ్డి, తదితరులు జమీఉల్లా చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారికి జిల్లా కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.